# దాడి కేసులో 14మంది పై కేసు నమోదు

అల్లాదుర్గం జనవరి 18 (ప్రజాజ్యోతి)

అల్లాదుర్గం మాజీ ఎంపీపీ అనిల్ కుమార్ రెడ్డి , మాజీ సర్పంచ్ అంజి యాదవ్, పై దాడి కేసులో 14 మంది పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శంకర్ తెలిపారు. పంచాయతీ స్థలం విషయంలో అనిల్ కుమార్ రెడ్డి ఇంటి వద్దకు వెళ్లి గొడవ చేసి దాడి చేసిన వారిపై సిసి ఫుటేజీ ఆధారంగా విచారణ జరిపి పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు ఆరుగురిని అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్లు పేర్కొన్నారు. 8 మంది పరారులో ఉన్నట్లు త్వరలో వారికి పట్టుకొని న్యాయస్థానానికి అప్పగిస్తా మన్నారు.




సోమవారం 19 జనవరి 2026 పేజీలు : 10

# మీరు, మీరు చూసుకోండి మా మంత్రుల జోలికి రావొద్దు



- మీడియా సంస్థల మధ్య గొడవలుంటే తలుపులు మూసుకొని కొట్టుకోవాలన్న సీఎం రేవంత్
- మంత్రులను బద్నాం చేయవద్దు, రాసేముందు తన వివరణ తీసుకోవాలని సూచన
- సింగరేణి టెండర్లలో అవినీతికి తావులేదు, అనుభవం ఉన్నవారికే కాంట్రాక్టులు అని స్పష్టం
- అయోధ్యలా భద్రాచలాన్ని అభివృద్ధి చేస్తామని హామీ, బీఆర్ఎస్‌పై తీవ్ర విమర్శలు
- ఖమ్మంలో రూ.362 కోట్ల అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీడియా సంస్థలపై తీవ్ర స్వరంతో విరుచుకుపడ్డారు. తమ మంత్రుల ప్రతిష్ఠకు భంగం కలిగించేలా వార్తలు రాయవద్దని, మీడియా సంస్థల మధ్య ఏవైనా గొడవలుంటే తలుపులు మూసుకుని కొట్టుకోండి అని ఘాటుగా వ్యాఖ్యానించారు. సింగరేణి బొగ్గు గనుల కేటాయింపులో కుంభకోణం జరిగిందంటూ మీడియాలో వచ్చిన కథనాలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఆదివారం ఖమ్మం జిల్లాలో పర్యటించిన ఆయన, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఏదులాపురంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా మీడియాను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, “మీకు గొడవలుంటే మీరు, మీరు చూసుకోండి. మా మంత్రుల జోలికి మాత్రం రావొద్దు. ఏదైనా రాసేముందు నన్ను వివరణ అడగండి, నేను ఎప్పుడైనా అందుబాటులో ఉంటాను. అంతేకానీ మా మంత్రులను బద్నాం చేయొద్దు. వారిపై వార్తలు వస్తే నా గౌరవానికి భంగం కలుగుతుంది“ అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు మీడియా సంస్థల మధ్య వివాదం నడుస్తోందన్న ప్రచారం నేపథ్యంలో సీఎం ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. బీఆర్ఎస్ నేతలు బలపడేలా తప్పుడు ప్రచారాలు చేయవద్దని ఆ రెండు మీడియా సంస్థలకు హితవు పలికారు.

2

## ఆస్తుల సంపాదన కోసం రాజకీయాల్లోకి రాలేదు: భట్టి విక్రమార్క

- నైనీ బొగ్గు బ్లాక్ టెండర్ల విషయంలో ఓ పత్రికలో అడ్డగోలు రాతలంటూ ఫైర్
- కట్టుకథలకు భయపడి లొంగిపోయే వ్యక్తిని కాదన్న డిప్యూటీ సీఎం
- ప్రభుత్వ వనరులు ప్రజలకు సమానంగా పంచడమే తన లక్ష్యమని వెల్లడి



ప్రజాజ్యోతి జనవరి 18

కట్టుకథలు, పిట్ట కథలు అల్లి ప్రజలను మభ్య పెట్టేలా కథనాలు ప్రచురిస్తే భయపడి లొంగిపోయే వ్యక్తిని కాదంటూ తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఓ పత్రికపై మండిపడ్డారు. నైనీ బొగ్గు గనుల టెండర్ల వ్యవహారంలో తనపై ఆరోపణలు గుప్పిస్తూ ఓ పత్రికలో వచ్చిన కథనంపై భట్టి స్పందించారు. ప్రజాభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆస్తుల సంపాదన కోసమో, వ్యాపారాన్ని విస్తరించుకునేందుకో రాజకీయాల్లోకి రాలేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆస్తులను, వనరులను ప్రజలకు సమానంగా పంచడమే తన లక్ష్యమని ఆయన చెప్పారు. “నైనీ బొగ్గు బ్లాక్ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారమే టెండర్లు పిలవాలని సింగరేణి సంస్థకు సూచించాం. టెండర్లను పిలిచింది సింగరేణి సంస్థే తప్ప మంత్రి కాదు. గనులు ఉన్న ప్రాంతం క్లిష్టమైనది కావడంతో ఫీల్డ్ విజిట్ నిబంధన తప్పనిసరి. కేంద్ర ప్రభుత్వ సంస్థల్లోనూ ఇలాంటి నిబంధనలు ఉన్నాయి. సింగరేణి ప్రజల ఆస్తి.. బొగ్గు గనులు ప్రజల ఆత్మగౌరవం. గద్దలు, దోపిడీదారులు, వ్యవస్థీకృత నేరగాళ్ల నుంచి తెలంగాణ ఆస్తులను కాపాడతాను. మీడియా

2

## శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు

- పాల్గొన్న నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి



శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 18:

శివ్వంపేట మండలం సికింద్లాపూర్ గ్రామ శివారులో ఉన్న ప్రముఖ శ్రీ లక్ష్మీనరసింహ దేవస్థానంలో మాఘ అమావాస్య సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శివ్వంపేట మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. దేవస్థానంలో ప్రత్యేక అభిషేకాలు, హోమాలు, పూర్వ సంప్రదాయ పూజా కార్య క్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించడంతో పెద్ద సంఖ్యలో భక్తులు, స్థానిక ప్రజలు హాజరై, స్వామివారిని దర్శించుకున్న ఈ పూజా కార్యక్రమంలో శివ్వంపేట మండలానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు పిఎసిఎస్ చైర్మన్ వెంకట్రామి రెడ్డి, మాధవరెడ్డి పులి మామిడి నవీన్ గుప్తా తో పాటు పలువురు స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మీరు, మీరు చూసుకోండి మా మంత్రుల జోలికి రావొద్దు

ఈ సందర్భంగా మీడియాను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, "మీకు గొడవలుంటే మీరు, మీరు చూసుకోండి. మా మంత్రుల జోలికి మాత్రం రావొద్దు. ఏదైనా రాసేముందు నన్ను వివరణ అడగండి, నేను ఎప్పుడైనా అందుబాటులో ఉంటాను. అంతేకానీ మా మంత్రులను బద్నాం చేయొద్దు. వారిపై వార్తలు వస్తే నా గౌరవానికి భంగం కలుగుతుంది" అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు మీడియా సంస్థల మధ్య వివాదం నడుస్తోందన్న ప్రచారం నేపథ్యంలో సీఎం ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. బీఆర్ఎస్ నేతలు బలపడేలా తప్పుడు ప్రచారాలు చేయవద్దని ఆ రెండు మీడియా సంస్థలకు హితవు పలికారు. అనంతరం సింగరేణి అంశంపై మాట్లాడుతూ, కొన్ని పత్రికలు బొగ్గు మాయమైందని, కుంభకోణం జరిగిందని అసత్యాలు రాస్తున్నాయని విమర్శించారు. "సింగరేణి టెండర్లను అనుభవం ఉన్న సంస్థలకే ఇస్తాం. ఇందులో ఏ మాత్రం అవినీతికి తావు లేదు. మా రెండేళ్ల పాలనలో ఎలాంటి అవకతవకలు జరగలేదు" అని ఆయన స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా నుంచే తన రాజకీయ ప్రస్థానం ప్రారంభమైందని గుర్తు చేసుకున్న రేవంత్, జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా రూ.362 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తూ, ఆ ప్రభుత్వ హయాంలో రేషన్ కార్డు పొందాలంటే ఎవరో ఒకరు చనిపోవాల్సిన దుస్థితి ఉండేదని, కానీ తమ కాంగ్రెస్ ప్రభుత్వం లక్షలాది మందికి కొత్త రేషన్ కార్డులు ఇచ్చిందని తెలిపారు. ఎన్టీఆర్ రూ.2కే కిలో బియ్యం ఇస్తే, తాము ఉచితంగా సన్నబియ్యం అందిస్తున్నామని, వైఎస్ఆర్ ఉచిత విద్యుత్ స్ఫూర్తితో 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ఇస్తున్నామని వివరించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను పేదలకు కేటాయించామని చెప్పారు. భద్రాచలం అభివృద్ధిపై మాట్లాడుతూ, కేసీఆర్ రూ.100 కోట్లు ఇస్తానని మాట తప్పారని, తమ ప్రభుత్వం భూసేకరణ పూర్తి చేసి అయోధ్య తరహాలో భద్రాద్రిని అద్భుతంగా తీర్చిదిద్దుతుందని హామీ ఇచ్చారు. మంత్రులంతా సమన్వయంతో పనిచేస్తున్నారని, రాబోయే పదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని, తెలంగాణను దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

## ఆస్తుల సంపాదన కోసం రాజకీయాల్లోకి రాలేదు: భట్టి విక్రమార్క

కట్టుకథలు, పిట్ట కథలు అల్లి ప్రజలను మభ్య పెట్టేలా కథనాలు ప్రచురిస్తే భయపడి లొంగిపోయే వ్యక్తిని కాదంటూ తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఓ పత్రికపై మండిపడ్డారు. నైనీ బొగ్గు గనుల టెండర్ల వ్యవహారంలో తనపై ఆరోపణలు గుప్పిస్తూ ఓ పత్రికలో వచ్చిన కథనంపై భట్టి స్పందించారు. ప్రజాభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆస్తుల సంపాదన కోసమో, వ్యాపారాన్ని విస్తరించుకునేందుకో రాజకీయాల్లోకి రాలేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆస్తులను, వనరులను ప్రజలకు సమానంగా పంచడమే తన లక్ష్యమని ఆయన చెప్పారు. "నైనీ బొగ్గు బ్లాక్ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారమే టెండర్లు పిలవాలని సింగరేణి సంస్థకు సూచించాం. టెండర్లను పిలిచింది సింగరేణి సంస్థే తప్ప మంత్రి కాదు. గనులు ఉన్న ప్రాంతం క్లిష్టమైనది కావడంతో ఫీల్డ్ విజిట్ నిబంధన తప్పనిసరి. కేంద్ర ప్రభుత్వ సంస్థల్లోనూ ఇలాంటి నిబంధనలు ఉన్నాయి. సింగరేణి ప్రజల ఆస్తి.. బొగ్గు గనులు ప్రజల ఆత్మగౌరవం. గద్దలు, దోపిడీదారులు, వ్యవస్థీకృత నేరగాళ్ల నుంచి తెలంగాణ ఆస్తులను కాపాడతాను. మీడియా సంస్థల మధ్య ఉన్న విషయాల్లోకి ప్రజాప్రతినిధులను లాగొద్దు. వ్యక్తిత్వాన్ని హననం చేసే కథనాలు రాసే అధికారం ఎవరికీ లేదు. ఆ మీడియా కథనంలో నా పేరును అనవసరంగా తీసుకువచ్చారు. ఆ పత్రికలో వచ్చిన కథనం వెనుక రాజకీయ ఉద్దేశం ఏమిటో తెలిశాక పూర్తి వివరాలు వెల్లడిస్తా. వైఎస్ రాజశేఖర్ రెడ్డిపై ఉన్న కోపాన్ని ఆయన సన్నిహితుడినైన నాపై చూపిస్తున్నారు. నాయకుల మధ్య విభేదాలు సృష్టించేందుకు కట్టుకథలు రాశారు. ఈ కట్టుకథలకు భయపడి లొంగిపోయే వ్యక్తిని కాదు" అని భట్టి విక్రమార్క అన్నారు.

## రూ.22 కోసం స్నేహితుడి దారుణ హత్య..

# మెదక్‌లో దారుణం

- మద్యం మత్తులో స్నేహితుడిని చంపేసిన వలస కూలీ
- పోలీసుల ఎదుట నేరం అంగీకరించి లొంగిపోయిన నిందితుడు మహేశ్




జనవరి 18 (ప్రజా జ్యోతి )

మెదక్ జిల్లాలో అత్యంత దారుణమైన సంఘటన చోటుచేసుకుంది. కేవలం 22 రూపాయల బాకీ కోసం ఓ వ్యక్తి తన స్నేహితుడిని కిరాతకంగా హత్య చేశాడు. చేగుంట మండలం అనంతసాగర్ గ్రామంలో పండుగ పూట జరిగిన ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. మద్యం మత్తులో విచక్షణ కోల్పోవడం ఒక నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. యూపీకి చెందిన మహ్మద్ సిరాజ్, మహేశ్ కుమార్ వర్మ బతుకుదెరువు కోసం అనంతసాగర్ గ్రామంలో నివసిస్తూ కూలీ పనులు చేసుకుంటున్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఇద్దరూ కలిసి మద్యం సేవించారు. ఆ సమయంలో గతంలో సిరాజ్ ఇవ్వాల్సిన రూ.22 బాకీ గురించి మహేశ్ ప్రస్తావించాడు. ఈ చిన్న విషయం కాస్తా ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వాదానికి దారితీసింది. మద్యం మత్తులో ఉన్న మహేశ్ తీవ్ర ఆగ్రహానికి గురై సిరాజ్‌పై దాడికి పాల్పడ్డాడు. సిరాజ్ తలను సమీపంలోని చెట్టుకు బలంగా కొట్టి, అనంతరం అక్కడే ఉన్న బండరాయితో తలపై మోదాడు. ఈ దాడిలో తలకు తీవ్ర గాయాలైన సిరాజ్ అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. ఇద్దరూ ప్రాణ స్నేహితుల్లా మెలిగేవారని, ఇంత చిన్న కారణానికి హత్య జరగడం అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసిందని స్థానికులు పేర్కొన్నారు. సమాచారం అందుకున్న చేగుంట పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. నిందితుడు మహేశ్ కుమార్ వర్మ తన నేరాన్ని అంగీకరించడంతో అతడిని అదుపులోకి తీసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రూ.22 కోసం ఒకరు ప్రాణాలు కోల్పోగా, మరొకరు జైలు పాలు కావడం వారి కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది.

# ముఖ్యమంత్రివా.. ముఠా నాయకుడివా..
# సీఎం రేవంత్ రెడ్డి పై కేటీఆర్ ఫైర్

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజం
- బీఆర్ఎస్ జెండా గద్దెలు కూల్చాలన్నారంటూ తీవ్ర ఆగ్రహం
- పాత బాస్ ఆదేశాలతోనే రేవంత్ పనిచేస్తున్నారని విమర్శ




జనవరి 18 (ప్రజా జ్యోతి )

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ జెండా గద్దెలను ధ్వంసం చేయాలంటూ సీఎం మాట్లాడడం ఏంటంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన ముఖ్య మంత్రి, హోంమంత్రి పదవుల్లో ఉండి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. "ముఖ్యమంత్రివా లేక ముఠా నాయకుడివా?" అని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. రాజ్యాంగ బద్ధమైన బాధ్యతలను మరిచి, అసాంఘిక చర్యలను ప్రోత్సహించేలా మాట్లాడటం ద్వారా సీఎం తన స్థాయిని దిగజార్చుకున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రజల గుండెల్లో గులాబీ జెండాకు ఉన్న స్థానాన్ని చూసి ముఖ్యమంత్రికి మైండ్ బ్లాక్ అయినట్లుందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రెండేళ్లలోనే కాంగ్రెస్ ప్రభుత్వం అట్టర్ ఫ్లాప్ అయిందని, తీవ్ర ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుందని ఆరోపించారు. ఈ నేపథ్యంలోనే సీఎంకు మతిభ్రమించిందని, ఆయన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనమని అన్నారు. సోషల్ మీడియాలో చిన్న పోస్టు పెడితేనే కేసులు పెట్టి అరెస్టులు చేసే పోలీసు శాఖ, ఇప్పుడు నేరుగా హింసను ప్రేరేపించేలా మాట్లాడిన ముఖ్యమంత్రిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ వ్యాఖ్యల పై రాష్ట్ర డీజీపీ తక్షణమే స్పందించి, సీఎం పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా ఉంటూ రేవంత్ రెడ్డి తెలుగుదేశం పార్టీ పాట పాడటం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని కేటీఆర్ ఆరోపించారు. గత రెండేళ్లుగా తన పాత బాస్ ఆదేశాల మేరకే తెలంగాణ జలహక్కులను కాలరాశారని, నేటి వ్యాఖ్యలతో ఆయన నిజస్వరూపం బట్టబయలైందని అన్నారు. కాంగ్రెస్ మునిగిపోయే నావ అని అర్థం కావడంతోనే, దాని నుంచి బయటకు దూకేందుకు రేవంత్ రంగం సిద్ధం చేసుకుంటున్నారని విమర్శించారు. ఒకవైపు బీజేపీతో చీకటి ఒప్పందాలు, మరోవైపు టీడీపీని రాష్ట్రంపై రుద్దే ప్రయత్నాలను తెలంగాణ సమాజం తిప్పికొడుతుందని హెచ్చరించారు.

# దిక్కును కోల్పోయిన కుటుంబానికి ముస్లిం కమిటీ ఆర్థిక సాయం

## కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు

**నారాయణఖేడ్ జనవరి 18 (ప్రజా జ్యోతి )**

మానవత్వంతో దిక్కును కోల్పోయిన ఆర్థికంగా అలమటిస్తున్న కుటుంబానికి నారాయణఖేడ్ ముస్లిం కమిటీ ఆధ్వర్యంలో వివిధ అవసరాల నిమిత్తం మొత్తం రూ.75 వేల ఆర్థిక సహాయం అందజేసినట్లు కమిటీ అధ్యక్షులు వసీం ఖతీబ్ తెలిపారు. శనివారం సాయంత్రం ఖేడ్ పట్టణంలోని రొప్పి పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వసీం ఖతీబ్ మాట్లాడుతూ, విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందిన షకీర్ కుటుంబానికి రూ.50 వేల ఆర్థిక సహాయం, వివాహ అవసరాల




నిమిత్తం రూ.20 వేలతో పాటు వైద్య ఖర్చుల కోసం రూ.5 వేల సహాయం అందజేశామని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కార్‌ను శాలువ తో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశం




లో కమిటీ ఉపాధ్యక్షులు ఎం.డి. ఫెరోజ్, అక్బర్ ఖాన్, కార్యదర్శి షారుఖ్ ఖాన్, సహాయ కార్యదర్శి ఎం.డి. ఇషాక్ సాబ్, కోశాధికారి ముక్రంఖాన్, ముజీబ్, ఇమ్రాన్, సలహాదారు ఇస్మాయిల్‌తో పాటు ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కొప్పోల్ ఉమా సంగమేశ్వర ఆలయంలో పోటెత్తిన భక్తులు

**– పుష్కరిణిలో మౌని అమావాస్య స్నానాలు.**

**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి;**

పెద్ద శంకరంపేట మండల పరిధిలోని కొప్పోలు ఉమా సంగమేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం మౌని అమావాస్య సందర్భంగా భక్తులు తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక మహారాష్ట్ర భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయానికి పోటెత్తారు. మౌని అమావాస్య సందర్భంగా పుష్కరిణిలో భక్తులు స్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం నుండే పార్వతి సమేత సంగమేశ్వర స్వామి దర్శనానికి



అధిక సంఖ్యలో హాజరైన భక్తుల తో గుడి పరిసరాలు ఆధ్యాత్మిక శోభని సంతరించు కున్నాయి. ఓం నమశ్శివాయ పంచాక్షరి మంత్రంతో ఆలయం మారుమోగింది.



భక్తులకు ఏలాంటి ఇబ్బంది తలెత్తకుండా ఆలయ కమిటీ బాధ్యులు మరియు పోలీసులు భక్తులకు సౌకర్యాలు ఏర్పాటు చేశారు. కిష్టప్ప సంగమేశ్వర ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు.

# జహీరాబాద్ 32వ వార్డు బరిలో ఇంజనీర్ ఖిజర్ అలీ ఖాన్ కుటుంబం

**జహీరాబాద్, జనవరి 18(ప్రజా జ్యోతి న్యూస్)**

జహీరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో జహీరా బాద్ పట్టణంలోని 32వ వార్డు (ఎన్ జి ఓ"ఎస్ )కాలనీ & సుభాష్ గంజ్) నుండి పోటీ చేసేందుకు యువ నాయకుడు, బీఈ సివిల్ ఇంజనీర్ మహమ్మద్ ఖిజర్ అలీ ఖాన్ తన సంసిద్ధతను ప్రకటించారు. ఈ మేరకు ఆయన తన దరఖాస్తును గౌరవ ఎమ్మెల్యే శ్రీ కె. మాణిక్ రావు మరియు బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ దేవి ప్రసాద్ కి అందజేశారు. ఈ సందర్భంగా ఖిజర్ అలీ ఖాన్ మాట్లాడుతూ, వార్డు రిజర్వేషన్ల నేపథ్యంలో పార్టీ ఆదేశాల మేరకు తాను కానీ లేదా తన భార్య కానీ పోటీలో



ఉంటామని స్పష్టం చేశారు. "మహమ్మద్ మజహర్ ఖాన్ కుమారుడిగా స్థానికులతో నాకు విడదీయలేని అనుబంధం ఉంది. ఒక సివిల్ ఇంజనీర్‌గా నాకున్న విజ్ఞానంతో వార్డులోని డ్రైనేజీ, రోడ్లు మరియు మౌలిక సదుపాయాలను శాస్త్రీయంగా అభివృద్ధి చేస్తాను. పార్టీ నమ్మకంతో అవకాశం కల్పిస్తే, నేను లేదా నా భార్య పోటీ చేసి భారీ మెజారిటీతో విజయం సాధిస్తాం" అని ధీమా వ్యక్తం చేశారు. మీడియా మరియు ఓటర్ల సహకారం కోరుతూ.. "ఎన్నికల్లో పోటీ చేసేందుకు మేము పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉన్నాము. వార్డు ఓటర్లు, పెద్దలు మరియు మీడియా మిత్రులు మాకు సహకరించి ఆశీర్వదించాలని కోరుతున్నాము. ప్రజా సమస్యల పరిష్కారమే మా ప్రథమ ప్రాధాన్యత. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాము," అని ఖిజర్ అలీ ఖాన్ పేర్కొన్నారు.

# రిజర్వేషన్ల తారుమారుతో ఆశావాహుల గగ్గోలు


**– ఆరు ఓసి రిజర్వేషన్లు ఎక్కువ మహిళా రిజర్వేషన్లతో పురుష నాయకుల్లో నిరాశ**

**ప్రజా జ్యోతి రామాయంపేట జనవరి 18**

మున్సిపల్ రిజర్వేషన్లు తాము భావించిన టు కోరుకున్నట్టు రాకపోవడంతో రామాయంపేట మున్సిపాలిటీ లోని కౌన్సిలర్ పదవి కోసం ఆశతో ఉన్న ఆశావాహులు వచ్చిన రిజర్వేషన్లను చూసి గగ్గోలుగా అయోమయం అవుతున్నారు గతంలో బీసీ ఆన్ రిజర్వు స్థానాల్లో ఎస్సీ ఎస్టీ మహిళ రావడం రామాయంపేట అత్యధిక బీసీ జనాభా ఉండగా ఆరు ఆన్ రిజర్వు స్థానాలు రావడం విసికి మూడు స్థానాల్లో మాత్రమే రిజర్వేషన్ వచ్చింది కొన్ని స్థానాలు తాము అనుకున్నట్టుగా తమకు అనుకూలంగా ఉండే స్థానంలో తారుమారు కావడం కొందరు అభ్యర్థులు తమ స్థానం కోసం వెతుక్కోవడం కనిపిస్తున్నది మొత్తానికి రామాయంపేట మున్సిపల్ రిజర్వేషన్ ఆశావాహులకు అయోమయ స్థితిని ఏర్పించింది.

## భక్తుల సౌకర్యార్థం ఏడుపాయల లో పటిష్ట పోలీస్ బందోబస్తు

**– ఏ ఎస్పీ ఎస్ మహేందర్**



**మెదక్ పాపన్నపేట (ప్రజాజ్యోతి) జనవరి 18:**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడు పాయలలలో మాఘ అమావాస్య సందర్భంగా భక్తుల సౌకర్యార్థం పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉదయాన్నే అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. బందోబస్తు ఏర్పాట్లను మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ ఆదివారం స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సదుపాయాలు, భద్రతా చర్యలు, మహిళా భక్తుల రక్షణ తదితర అంశాలపై అధికారులకు, సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. జాతరను శాంతియుతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తతో విధులు నిర్వర్తించాలని సూచించారు.అయన వెంట డి ఎస్పీ ప్రసన్న కుమార్, సిఐ జార్జ్, ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణి

**– చేసిన బిఆర్ఎస్ పార్టీ జహీరాబాద్ మండల అధ్యక్షులు తట్టు నారాయణ**



**జహీరాబాద్, జనవరి 18( ప్రజా జ్యోతి న్యూస్ )**

నియోజకవర్గ శాసన సభ్యులు కొనింటి మాణిక్ రావు ఆదేశాల మేరకు జహీరాబాద్ మండలంలోని అల్గోల్, అర్జున్ నాయక్ తాండ, ఖాసీం పూర్, హోతి (బి ), సత్వార్, మల్చేల్మా తాండ, రాయిపల్లి (డి ) గ్రామాలకు సంబంధించిన పన్నెండు చెక్కులకు గాను మొత్తం 440500/-నాలుగు లక్షల నలభైవేయిల ఐదు వందల రూపాయల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ మండల సర్పంచులు బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయా గ్రామాలకు వెళ్లి స్వయంగా అందజేశారు.ఈ కార్యక్రమం లో సర్పంచులు మచ్చేందర్, రాజు, చల్లా శ్రీనివాస్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు హీరు రాథోడ్, బిసి సెల్ అధ్యక్షులు అమిత్ కుమార్, మాజీ సర్పంచులు, జగదీశ్ చందర్ చవాన్, విజయ్ ఆయా గ్రామాల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు, చెంద్రకాంత్ రెడ్డి, గులాబ్ సింగ్, విజేందర్ రెడ్డి, పర్వేష్,వీర్ శెట్టి, సహీద్ అల్గోల్ ఉప సర్పంచ్, బుజ్జమ్మ, హోతి బి ఉప సర్పంచ్ విష్ణు, సత్వార్ ఉప సర్పంచ్ నాగేష్ ,రాయిపల్లి ఉప సర్పంచ్ స్వామిదాసు, మాజీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు శ్రీకాంత్ బక్కన్న, వైస్ అధ్యక్షులు అనిల్ కుమార్, ఆల్గోల్ మాజీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాహెర్ అలీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తట్టు నారాయణ మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు సహకారంతో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తూ ప్రజల కోసం నిత్యం అందుబాటులో ఉంటామని తెలియజేసారు.

## మాఘ అమావాస్య నృసింహ మహోత్సవము

**–పేట నరసింహ గుట్ట వద్ద జాతర**

**– అత్యధిక సంఖ్యలో హాజరైన భక్తజనం**

**– భక్తులకు అన్న సమర్పణ చేసిన భజరంగదళ్**



**జనవరి 18(ప్రజా జ్యోతి న్యూస్ )**

రామాయంపేట పట్టణాన్ని ఆనుకొని ఉన్న నరసింహ స్వామి గుట్ట పై ఆదివారం పూజ మహోత్సవ కార్యక్రమాలు జాతర జరిగింది వందల సంవత్సరాల నుండి స్వయంభుగా వెలసిన స్వామి గుహలో వెలవడం ప్రతి సంవత్సరం మాగం అమావాస్య రోజున స్వామివారి పూజా మహోత్సవాలు జరుగుతాయి ఆదివారం రోజున పెద్ద ఎత్తున భక్తులు వేకువజాము నుండి గుహలో నరసింహస్వామికి బారులు తీరి స్వామివారికి పూజలు నిర్వహించారు గత వారం రోజుల క్రితం గజవాడ నాగరాజు మాజీ కౌన్సిలర్ నవ నరసింహ నవ కొండత్మక సుదర్శన నరసింహ హోమం ఇక్కడే నిర్వహించారు పూజకు వచ్చిన భక్తులకు భజరంగదళ్ నరసింహ స్వామి గుట్ట వద్ద అన్న సమర్పణ కార్యక్రమం నిర్వహించారు ఆలయ శాశ్వత ధర్మకర్త వెంకటరమణ చారి పూజలు నిర్వహించారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

**– ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి**



**కొల్చారం (ప్రజాజ్యోతి) జనవరి 18:**

క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగి స్తాయని నర్సాపూర్ శాసన సభ్యురాలు వాకిటి సునీతా లక్ష్మా రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం నాడు మండల పరిధిలోని కోనాపూర్ గ్రామంలో నిర్వహించిన కేపీఎల్ సీజన్ 2 ఫైనల్ విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ గ్రామస్థాయిలో క్రీడలకు పెద్దల ప్రోత్సాహం చాలా అవసరమని అన్నారు. పండగ వాతావరణం లో ఇతర ప్రాంతా ల్లో ఉన్నవారు సైతం గ్రామానికి చేరుకొని యువకులందరూ గ్రామంలో ఒక తాటిపై చేరి స్నేహపూర్వకంగా క్రీడా పోటీలలో పాల్గొనడం శుభసూచకమని అన్నారు. యువకులు గ్రామంలో కలివిడిగా ఉండి ఇతరులకు వారికి తోచిన సహాయ సహకారాలు అందించి ముందు కు వెళ్ళినట్లయితే రాజకీయంగా ఎదుగుదలకు తోడ్పడు తుందని అన్నారు. గ్రామంలో కేపీఎల్ సీజన్ 2లో ఐదు జట్లు మూడు రోజులపాటు క్రీడలలో పాల్గొని ఉత్సాహంగా క్రికెట్ మ్యాచ్ లలో పాల్గొని సమిష్టిగా ముందుకు వెళ్లడం చాలా సంతోషకరం అన్నారు. ఫైనల్ విన్నర్ విజేతకు గ్రామ సర్పంచ్ మోత్కు నిర్మల మల్లేశం సాకారంతో 15వేల రూపాయల బహుమతి ప్రధానం రన్నర్ విజేతకు గ్రామ యువ నాయకుడు బిఆర్ఎస్పార్టీ మండల యువత విభాగం అధ్యక్షులు తునుకులపల్లి సంతోష్‌రావు సహకారంతో పదివేల రూపాయలు బహుమతి ప్రధానం తో పాటు విన్నర్ రన్నర్ కప్స్ మెమెంటోలు గోల్డ్ సిల్వర్ మెడల్స్ ప్రోత్సాహ బహుమతి ని అందజేశారు. అనంతరం సంతోష్ రావు, మల్లేశం ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పైతర సర్పంచ్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు రవితేజ రెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ మురళి, బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు గౌరీ శంకర్, నాయకులు పాశం శ్రీనివాస్ రెడ్డి, ముత్యం గారి సంతోష్ కుమార్, గ్రామస్తులు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జహీరాబాద్ నుండి మహిళల ఆవిష్కరణ ఎదగాలి

**– మాజీ మంత్రివర్యులు, జహీరాబాద్ ఇంచార్జ్ డాక్టర్ ఏ.చంద్రశేఖర రావు**

**జహీరాబాద్,జనవరి 18(ప్రజా జ్యోతి న్యూస్ )**

నియోజకవర్గ మహిళల ఆవిష్కరణ ఎదగాలి. ఈ కారిక్రామాన్ని ప్రారంభించి ఎన్నో అద్భుత సూచనలు ఇచ్చిన మాజి మంత్రి వర్యులు డా.ఎ.చంద్రశేఖర్ మాట్లాడుతు. సాధారణంగా పెద్ద పరిశ్రమలూ వ్యాపారా లకైతే పెట్టుబడి పెట్టే సంస్థలు చాలానే ఉంటాయి. కానీ చిన్నగా వ్యాపారం ప్రారంభించ దలచుకున్న వాళ్లకి అప్పులూ బ్యాంకు లోన్లే ఆధారం. అందుకు పూచీకత్తు పెట్టడానికి స్థిరాస్తుల్ని చూపాల్సి ఉంటుంది. అవేవీ లేనివారు పెట్టుబడికి డబ్బులేక ఎంత మంచి ఆలోచన ఉన్నా వ్యాపారం ఆశలు వదులు కుంటారు. అలాంటివారిని దృష్టిలో పెట్టు కుని వ్యాపారరంగంలో తమని తాము నిరూపించు కోవాలనుకునే వారికి ఆర్థికం గా అండగా ఉంటాం అన్నారు. యం.ఎస్. ఎఫ్ సామాజిక పారిశ్రామికవేత్త, మేనేజింగ్ డైరెక్టర్, అస్మా మాట్లాడుతూ.. జహిరాబాద్ ప్రాంతంలోని మహిళతో ఉన్న నైపుణ్యాల ను గుర్తించి వ్యాపారం చేసే వాళ్ళల్లో ఉన్న





వైపుణ్యాన్ని వ్యాపారాలుగా మారుస్తూ మహిళలు వ్యాపారం చేయుటకు కావలసిన ప్రతి మెళుకువలను ప్రదర్శించుటకు – మార్కెట్ కు సంబంధించిన సాధ్య అసాధ్యలు, ఏమిటి – ప్రణాలికలను ఎలా రచించాలి ఇలాంటి అనేక వ్యూహాలను ప్రదర్శించేందుకు బహుత్కార కారిక్రమం. ప్రతి మహిళలలోను వ్యాపార ఆలోచనలు ఉన్నపటికీ అది వ్యాపారంగా తెలియక పోవడం. మన గ్రామీణ ప్రాంతంలో అవసరాలను గుర్తించి ఆ అవసరాలనే ఆవిష్కరణలనుగా మార్చాలి. స్థానిక పరిశ్రమ లకు అణుగుణంగా మన వ్యాపారాలను ప్రారంభిస్తే గనుక మనకు ఉజ్వలమైన భవిష్యత్తు ఉంటుంది. త్వరలో అన్ని పరిశ్రమ యజమానులను సంప్రది ంచి మహిళలకు తగిన అవకాశాలు తమ కంపెనీలో వ్యాపార అవకాశాలను ఇవ్వాల ని విన్నవిస్తాను. నిష్మ లో కూడా మహిళా ఆధారిత పరిశ్రమలు నెలకోల్పాలని పెద్దల దృష్టికి తసుకెత్తాం అన్నారు. సుమారు 300 మంది మహిళలు వివిధ గ్రామాల నుండి హాజరై వారి అభిప్రాయలను తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ రామలింగారెడ్డి, మొగుడం పల్లి మండల అధ్యక్షులు మక్సూద్ అహ్మద్, జహీరాబాద్ పట్టణ అధ్యక్షులు కండెం నర్సిములు, న్యాల్కల్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ అధ్యక్షులు అర్షద్ అలీ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రసాద్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మహిళా అధ్యక్షులు మమత చంద్రకళ, స్వరూప, మారుణీ బాయి, చన్ను బీ, మల్లికా రెడ్డి, అరుణ, ఈశ్వరమ్మ, ఆసియా, తుల్జమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఎస్ఎఫ్ 2026 కు అన్ని ఏర్పాట్లు పూర్తి

**– ఈ నెల 19న ప్రారంభానికి సిద్ధమైన సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ 2026**

**– జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**సంగారెడ్డి, జనవరి 18, ప్రజాజ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

దక్షిణ భారతదేశంలో విద్యార్థుల శాస్త్రీయ ప్రతిభను ప్రోత్సహించే ఉద్దేశంతో నిర్వహించనున్న సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ 2026కు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. ఈ నెల 19 నుంచి 23 వరకు రామచంద్రపురం మండలం కొల్లూరులోని గాడియం ఇంటర్నేషనల్ స్కూల్ ప్రాంగణంలో ఈ సైన్స్ ఫెయిర్‌ను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆమె వెల్లడించారు. దక్షిణ భారతదేశానికి చెందిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాల నుంచి ఎంపికైన 210 నూతన శాస్త్రీయ ఆవిష్కరణలు ఈ సైన్స్ ఫెయిర్‌లో ప్రదర్శించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. బాల శాస్త్రవేత్తలు తమ ప్రతిభను చాటిచెప్పేలా 210 ఎగ్జిబిట్స్‌తో పాటు ఎన్ జి ఓల ద్వారా 40 సైన్స్ స్టాల్స్‌ను ఏర్పాటు చేస్తున్నట్లుపేర్కొన్నారు. నూతన ఆలోచనలు, పరిశోధనలతో రూపొందిన ఈఆవిష్కరణలు శాస్త్ర సాంకేతికతకు చేయూత నిస్తూ, విద్యార్థుల్లో ఆవిష్కరణాత్మక ఆలోచనలను పెంపొందించేందుకు దోహదపడతాయని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సైన్స్ ఫెయిర్‌ను జనవరి 19న (సోమవారం) ఉదయం 10 గంటలకు రాష్ట్ర మంత్రులు,ప్రజా ప్రతినిధులు,ఉన్నత స్థాయి అధికారులు అధికారికంగా ప్రారంభించనున్నట్లు ఆమె తెలిపారు. సైన్స్ ఫెయిర్‌ను పకడ్బందీ ఏర్పాట్లతో, భద్రత, వసతులు, సందర్శకుల సౌకర్యాల పరంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సందర్శకులకు ప్రవేశం కల్పించనున్నట్లు వెల్లడించారు. సైన్స్ ఫెయిర్‌ను అధికారులు, విద్యావేత్తలు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు,ఉపాధ్యాయులు, బాల మేధావులు, శాస్త్ర సాంకేతిక అభిమానులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, మీడియా ప్రతినిధులు, ప్రజలు, ఆసక్తి గల ప్రతి ఒక్కరూ ప్రత్యక్షంగా తిలకించి ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం ద్వారా సన్మానించబడిన కల్హేర్ సర్పంచ్ కోడి గంగారం

**కల్హేర్ 18 జనవరి ప్రజాజ్యోతి**

తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో కురుమగొల్ల యాదవ సంఘం ద్వారా నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచులను ప్రత్యేకం గా ఆహ్వానించి వారికి సన్మానం రాష్ట్ర నాయకుల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కురుమ గొల్ల యాదవ సర్పంచ్ మరియు ఉప సర్పం చులకు నిర్వహించిన సన్మాన సభలో పాల్గొన్న సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ సర్పంచ్ కోడి గంగారం తెలంగాణ రాష్ట్ర కురుమగుల్ల యాదవ సంఘం శాలువా కప్పి పుష్పగుచ్చంతో సన్మానిం చారు. కల్హేర్ సర్పంచ్ కోడి గంగారం మాట్లాడుతూ నా కృషిగా కురు మ గొల్ల యాదవ సోదరులకు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి పనులలో సహాయ సహకారాలు అందించడానికి వారికి తోడుగా ఉంటానని తెలిపారు. కార్యక్రమములో కేంద్ర. రాష్ట్ర స్థాయి ముఖ్య నాయకుల



పాల్గొన్నారు.

# ఏడుపాయలకు పోటెత్తిన జనం

- మాఘమాసం స్నానాలకు తరలి వచ్చిన భక్తులు
- మంజీరా నదీ పాయల్లో పవిత్ర స్నానాలు

**కొల్చారం, పాపన్నపేట (ప్రజాజ్యోతి ) జనవరి 18:**

మాఘ అమావాస్య సందర్భంగా ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన ఏడు పాయలకు భక్తులు పోటెత్తారు.తెల్లవారు జామునుంచే ఘనపూర్ ఆనకట్ట దగ్గర మంజీరా నదీ పాయల్లో పవిత్ర స్నానాలు చేసి వన దుర్గా భవానీ మాతను దర్శించి మొక్కులు చెల్లించు కున్నారు. ఆదివారం కూడా కలిసి రావడం



తో మంజీరా నది ఉత్తర వాహినిగా ప్రవహించే ఏడుపాయల్లో పవిత్ర స్నానాలు చేసేందుకు ఉమ్మడి మెదక్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచే కాక, హైదరాబాద్ నగర, పొరుగున ఉన్న కర్ణాటక, మహారాష్ట్ర నుంచి



వేలాదిగా భక్తులు తరలి వచ్చారు. పుణ్యా స్థానాలు ఆచరించి మొక్కులు సమర్పించు న్నారు. అలాగే పోతం శెట్టి పల్లి వైపున ఉన్నట్టు వంటి హనుమాన్ బండలు వద్ద ఉన్న హన్ మాన్ కి పురోహితులు కొలాచలా శ్రీనివాస్ శర్మ, కృష్ణశర్మ లు ప్రత్యేక పూజలు చేయగా భక్తులు, మాజీ ప్రజాప్రతినిధులు తరలివెల్లి దర్శించుకున్నారు.

## ప్రజలలో మునిగితేలుతున్న గుట్టప మచ్చేందర్ గ్రామాల ప్రజలు ఆహ్వానాల జోరు

**నారాయణఖేడ్ జనవరి 18 (ప్రజా జ్యోతి )**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రాంతంలోని ప్రజలు జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ బి ఆర్ ఎస్ నాయకులు గుట్టపు మచ్చేందర్ సేవా, భక్తి కార్యక్రమాలు చాపకింది నీరుల ప్రజలలో చాపకింది నీరుల రోజురోజుకు ప్రజల్లో దూసుకుపోవడంతో గ్రామా ప్రజల ఆహ్వానాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. విందు అయినా, శుభకార్యమైన, ఏ కార్యమైన గుట్టపు మచ్చేందర్ తమ కార్య క్రమానికి వస్తే బాగుండే అనే సాయికి ఎదిగిపోయినయి గుట్టపు మచ్చేందర్ సేవలు సేవలు సంగారెడ్డి జిల్లా మనూర్ మండలం ఉసిరిక పల్లి గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మారుతి రావు ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో పాల్గొన్న జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుట్టపు మచ్చేందర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దన్నారం సర్పంచ్ అమృత్,మాజీ సర్పంచ్



సిద్ధన్న,ఉప సర్పంచ్ విజయ్ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సంగారెడ్డి, నమిల్ల హన్మండ్లు,భాస్కర్,మోహన్, శివ కుమార్, నవీన్, శ్రీకాంత్, శ్రీనివాస్ పటేల్, సిద్దు, కుమార్, నర్సింలు,కిషన్ రావ్ పటేల్,గులామ్,సామెల్, జానీ పటేల్,పవన్,తదితరులు పాల్గొన్నారు.

## డప్పు కొట్టడానికి వెళ్లి కానరానిలోకానికి వెళ్లిన యువకుడు

- చెరువులో పడి శవమై తేలిన దొబ్బల రాజు.

**కొండాపూర్ ప్రజా జ్యోతి**

మండల కేంద్రమైన కొండాపూర్ గ్రామానికి చెందిన దొబ్బల బాలయ్య కుమారుడైన దొబ్బల రాజు వయసు్:25 సంవత్సరాలు, డప్పు కొట్టడానికి అని కొండాపూర్ గ్రామ శివారులో ఉన్న మ్యూజియం ప్రక్కన ఉన్న దర్గా వద్దకు దట్టి కప్పడానికి డప్పు కొట్టడానికి వెళ్లి తేదీ 31.12.2025 నాడు రాత్రి సుమారుగా 8 గంటలకు వెళ్ళినాడు. దర్గా పండగ అయ్యాక అందరూ ఎవరి ఇంటికి వారు వెళ్ళిపోయారు. కానీ దొబ్బల రాజు తిరిగి ఇంటికి రాలేదు. ఎస్సై సోమేశ్వరి కథనం ప్రకారం ఈ విషయంలో మిస్సింగ్ కేసు నమోదు చేయడం జరిగింది. అయితే తన గురించి వెతుకుతున్న క్రమంలో ఆదివారం తేదీ 18.01.2026 నాడు మధ్యానం 01.30 గంటలకు తెర్పోల్ గ్రామ శివరులో ఉన్న చెరువులో ప్రమాదవ శాత్తున పడి చనిపోయినాడని కొండాపూర్ పోలీస్ వారికి సమాచారం రాగానే సంఘటన స్థలానికి పోలీస్ వారు వెళ్ళి దొబ్బల రాజు శవంగా ఉన్నట్లు గుర్తిం చనైనది. మృతుడిని పోస్ట్ మార్టం కోసం సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిం



దని కొండాపూర్ ఎస్సై సోమేశ్వరి తెలిపారు.

## బాలయ్య (రిటైర్డ్ లైన్ ఇన్స్పెక్టర్) ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

**నారాయణఖేడ్ జనవరి 18**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణానికి చెందిన గాలెప్ప (రిటైర్డ్ లైన్ ఇన్స్పెక్టర్), బాలయ్య (రిటైర్డ్ లైన్ ఇన్స్పెక్టర్) అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొంది, ఇంటికి వచ్చిన విషయం తెలుసుకొని మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకుని ధైర్యంగా ఉండాలని, కష్టసుఖాల్లో అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్ మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్ మాజీ ఎంపిటిసి ముజామిల్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ విఠల్ నాయకులు చింటూ నరేష్, శంకర్ నాయక్, లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## స్వచ్ఛతే లక్ష్యం.. స్వచ్ఛభారత్‌కు యువత ముందడుగు

- గ్రామ భవిష్యత్ యువత చేతుల్లోనే



**వెల్దుర్తి ప్రజా జ్యోతి జనవరి 18**

వెల్దుర్తి మండల కేంద్రంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని యువత ఐక్యంగా నిర్వహించారు. కార్యక్రమం తొలి రోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో ప్రారంభమై పరిసర ప్రాంతాలను పూర్తిగా శుభ్రం చేశారు. ఈ కార్యక్రమాన్ని పొంబండ శేఖర ఆధ్వర్యంలో నిర్వహించగా, పెద్ద సంఖ్యలో యువత పాల్గొని శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా యువత మాట్లాడుతూ ఇలాంటి పరిశుభ్రత కార్యక్రమాలను మునుముందు మరిన్ని సార్లు నిర్వహిస్తామని, వెల్దుర్తి పట్టణాన్ని పరిశుభ్రమైన ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు.గ్రామ ప్రజలు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా, గ్రామ పంచాయతీ ఏర్పాటు చేసిన చెత్త స్వీకరణ ట్రాక్టర్‌లోనే వేయాలని వారు విజ్ఞప్తి చేశారు. గ్రామం పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్య కరమైన సమాజం ఏర్పడుతుందని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛత బాధ్యతగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గాంధీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



**కౌడిపల్లి ప్రజా జ్యోతి జనవరి 18**

గాంధీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని మహమ్మద్ నగర్ గ్రామంలో ఆదివారం రోజున చోటుచేసు కుంది వివరాల్లోకెళ్తే కౌడిపల్లి పోలీసులు మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మహమ్మద్ నగర్ గ్రామానికి చెందిన గాండ్ల రవి 35 ఈనెల 9వ తేదీన పని నిమిత్తం ఇంటి నుండి బయలుదేరి సాయంత్రం సమయంలో మహమ్మద్ నగర్ నుండి ద్విచక్ర వాహనంపై కౌడిపల్లి కి వెళుతుండగా డిసిసిబి బ్యాంక్ ఎదురుగా కుక్క అడ్డు రావడంతో కుక్కను తప్పించబోయి గాండ్ల రవి హైవే రోడ్డుపై ఉన్న డివైడర్‌కు ఢీకొట్టాడు గాండ్ల రవికి తీవ్ర గాయాలు కావడంతో 108 సహాయంతో నర్సాపూర్ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం కోసం నారాయణ సూరారం హాస్పిటల్ తరలించారు 8 రోజులు చికిత్స అనంతరం 17వ తేదీన గాంధీ ఆసుపత్రికి తరలించారు గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం రోజున మధ్యాహ్నం గాండ్ల రవి మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతిని తల్లి గాండ్ల సుశీల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## పేదల సహకారమే గ్రోస్ లక్ష్యం

- 32 కుటుంబాలకు సరుకులు పంపిణి
- కోశాధికారి గంట సంపత్




మెదక్( ప్రజాజ్యోతి ) జనవరి 18:
నిరుపేదలను ఆదుకొని తోచిన సహాయం అందించడంలోనే సంతృప్తి లభిస్తుందని ఉమ్మడి మెదక్ జిల్లా రీజియన్ లెవెల్ కోఆర్డినేటర్ శ్రీమతి బహుమతి అన్నారు. ఆదివారం నాడు జిల్లా కేంద్రం మెదక్ పట్టణంలో గ్రోస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 32 కుటుంబాలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఆదివారం ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మెదక్ సి ఎస్ ఐ చర్చ్ దేవాలయ ప్రాంగణంలో మెదక్ పట్టణంలోని గ్రోస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 32 కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీకి మెదక్ చర్చి కోశాధికారి ముఖ్య అతిథిగా గంట సంపత్ విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆకలితో అలమటించే నిరుపేదలకు తన సహాయ సహకారాలు ఎల్లపుడు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ శ్రీమతి బహుమతితో సంస్థ ప్రతినిధి జాయ్ ముద్రే తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో చెర్రీ, మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల క్షేమం కోసమే ఎమ్మెల్యే పట్లోళ్ల అనుపమ సంజీవరెడ్డి దంపతులు సంగమేశ్వర ఆలయం ప్రత్యేక పూజలు





నారాయణఖేడ్ జనవరి 18 (ప్రజా జ్యోతి )
సంగారెడ్డి జిల్లా మానూర్ మండల పరిధిలోని బోరంచ గ్రామంలో అతిపురతనమైన ప్రసిద్ది చెందిన శ్రీ శ్రీ సంగమేశ్వర దేవ స్థానంలో ఆదివారం మాఘ అమావాస్య మంజీర నదీ పుణ్య స్నానాల కార్యక్రమంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల అనుపమ సంజీవరెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజ అభిషేకం హోమ గంగా హారతి కార్యక్రమలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు పొందారు. నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రజలు క్షేమంగా ఉండాలని వారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బోరంచ గ్రామ పెద్దలు మరియు ప్రజలు, భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మాఘ అమావాస్య సందర్భంగా ఘనంగాశ్రీ భగలాముఖి శక్తిపీఠంలో ప్రత్యేక పూజలు

శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 18
మాఘ అమావాస్య సందర్భంగా శివ్వంపేట మండల కేంద్రంలో కొలువై వెలసిన శ్రీ భగలాముఖి శక్తిపీఠం దేవాలయంలో ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ పవిత్ర దినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర నలు మూలలతో పాటు పలు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి రావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిట లాడింది. ఈ సందర్భంగా ఆలయ ఫౌండర్ చైర్మన్, భగలాముఖి ఉపాసకులు శాస్త్రులు వెంకటేశ్వర శర్మ, వామన శర్మ వేద పండితుల ఆధ్వర్యంలో ఆలయ యాగశాలలో ప్రత్యేక యజ్ఞాలు నిర్వహించారు. భగలాముఖి అమ్మవారికి అర్చనలు, మహా మంత్ర హవనం, మహా పూజలు, పంచామృతాలతో అభిషేకం, రుద్రార్చన హవనం, పూర్ణాహుతి వంటి విశేష పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో పూర్తయ్యాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు



నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశామని ఆలయ ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర శర్మ మాట్లాడుతూ, నేటి సమాజంలో ఇతరులకు చెడు కోరే శత్రువుల వల్ల అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అటువంటి శత్రు బాధల నుంచి భక్తులను రక్షించే శక్తి శ్రీ భగలాముఖి అమ్మవారిదేనని పేర్కొన్నారు. అమ్మవారి దర్శనం ద్వారా మోక్ష ఫలితాలు, పుణ్యఫలితాలు లభిస్తాయని భక్తులకు వివరించారు. భక్తులకు ఈ మాఘ అమావాస్య సందర్భంగా పబ్బ స్వరూప రాణి రమేష్ గుప్తా కుటుంబ సభ్యులు



భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా మాట్లాడుతూ, అన్ని దానాల్లో అన్నదానం ఎంతో గొప్పదని, భగలాముఖి అమ్మవారి సన్నిధిలో ఈ సేవ చేయడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ప్రతి అమావాస్య రోజున ఇక్కడ అన్నదాన కార్యక్రమం కొనసాగుతుందని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు, భక్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కొంతాన్‌పల్లిలో గ్రామస్థాయి క్రికెట్ పోటీలు



- విజేతలకు బహుమతులు అందజేసిన సర్పంచ్ చింతల విజయ వెంకట్రాంరెడ్డి

శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 18 :
శివ్వంపేట మండలం కొంతాన్‌పల్లి గ్రామంలో గ్రామస్థాయి క్రికెట్ పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ పోటీల్లో గ్రామ యువత ఉత్సాహంగా పాల్గొని తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించారు. పోటీలు ముగిసిన అనంతరం గ్రామ సర్పంచ్ చింతల విజయ వెంకట్రాం రెడ్డి, శివ్వంపేట మండల పీఏసీఎస్ చైర్మన్ వెంకటరామి రెడ్డి విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రథమ విజేత ట్రోఫీతో



పాటు రూ.5,000 నగదు బహుమతి, ద్వితీయ విజేత ట్రోఫీతో పాటు రూ.3,000 నగదు బహుమతి, తృతీయ విజేత ట్రోఫీతో పాట రూ.1,000 నగదు బహుమతి, చతుర్థ విజేత ట్రోఫీతో పాటు రూ.1,000 నగదు బహుమతి, పంచమ విజేత ట్రోఫీతో పాటు రూ.1,000 నగదు బహుమతి అందజేశారు, ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఆకుల నవీన్, పీఏసీఎస్ సీఈవో గొల్ల మధు యాదవ్, గొల్ల యాదగిరి, గుణాల రాములు గౌడ్, టేకులపల్లి రవీందర్ రెడ్డి, కుల్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యంగా ఇలాంటి క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని గ్రామస్తులు పేర్కొన్నారు.

## ఎన్నికల హామీని నిలబెట్టుకున్న భీమ్లా తాండ సర్పంచ్

- అభినందించిన గ్రామస్తులు ప్రజలు

శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 18:
శివ్వంపేట మండలం భీమ్లా తాండ గ్రామపంచాయతీ పరిధిలోని తోర్య తాండలో గ్రామస్తులకు శాశ్వత నీటి సౌకర్యం కల్పించాలనే లక్ష్యంతో ఎన్నికల్లో ఇచ్చిన హామీని సర్పంచ్ కేతావత్ లక్ష్మీ దుర్గా నాయక్ నెరవేర్చారు. తోర్య తాండలోని శ్రీ సేవాలాల్ జగదాంబ ఆలయం సమీపంలో సుమారు రూ. 60,000/- వ్యయంతో బోరు వేయించగా, అందులో పుష్కలంగా నీరు రావడంతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ బోరు గ్రామస్తులకు త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారంగా నిలవనుంది. ఈ సందర్భంగా సర్పంచ్ కేతావత్ లక్ష్మీ దుర్గా నాయక్ మాట్లాడుతూ, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా అమలు చేస్తూ భీమ్లా తాండను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం తన ప్రధాన లక్ష్యమని తెలిపారు.



ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కంసా వెంకటేష్ నాయక్, వార్డ్ మెంబర్ నరేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాండు నాయక్, తుకారాం నాయక్, గేమ్యా సింగ్ నాయక్, నాజం, పాతూలోత్ విజేష్, వినోద్, సీనియర్ నాయకులు పి. భాస్కర్, సుధాకర్, కిషన్, మీట్యా, వినేష్, తాండ పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.